




తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డీస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 7, నవంబర్ 2024 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-


## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో

# ట్రంప్ ఘన విజయం



అక్షర విజేత, హైదరాబాద్ :

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ గెలుపొందారని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అధ్యక్ష పదవీకి మ్యాజిక్ ఫిగర్ 270 సీట్లు అవసరం కాగా.. ట్రంప్ ఇప్పటికే 277 సీట్లను గెలుచుకున్నారు. స్వింగ్ స్టేట్స్‌లో సైతం ట్రంప్ ఆధిపత్యంలో ఉండటంతో ఆయన ఘన విజయం సాధించారు. మరోవైపు రిజల్ట్స్ పూర్తయ్యేంత వరకు కూడా ఓటమిని ఒప్పుకోమని కమలా ఫాలోవర్స్ పేర్కొనడం గమనార్హం. విజయం తరువాత ట్రంప్ మీడియాతో మాట్లాడారు. అసాధ్యాన్ని అమెరికా ప్రజలు సుసాధ్యం చేశారు. సరిహద్దులను నిర్ణయిస్తాం. మస్క్‌తో సహా నా విజయానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు. అమెరికా రాజకీయాల్లో కొత్త స్టార్ ఎలన్ మస్క్ అని పేర్కొన్నారు ట్రంప్. ఎవరైనా చట్టబద్ధంగానే దేశంలోకి రావాలి అన్నారు ట్రంప్. అమెరికా ప్రజలు గర్వపడేలా అభివృద్ధి చేస్తాం. స్వింగ్ స్టేట్లలో విజయం పై ట్రంప్ ఆనందం వ్యక్తం చేశారు. అమెరికా ప్రజలు తనకు గొప్ప విజయాన్ని అందించారు. ఇక అమెరికాకు స్వర్ణయుగం తీసుకొస్తాను. అమెరికా ప్రజల కోసం నిత్యం పని చేస్తానని తెలిపారు.

## ట్రంప్‌నకు మోదీ శుభాకాంక్షలు

-2లో





## సామాజిక న్యాయం కోసం

# కుల గణన

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్

9లో

- అవకాశాల్లో సమానత్వం,
- అణగారిన వర్గాల సామాజిక న్యాయం కోసం ఈ క్రతువు
- తెలంగాణ ప్రారంభమై..దేశ వ్యాప్తంగా రాహుల్ సారధ్యంలో సాగనున్న ప్రక్రియ

## ద్వాక్రా గ్రూపులకు

# భారీగా రుణాలు

### బ్యాంకర్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం



అక్షర విజేత, హైదరాబాద్ :

హైదరాబాద్ స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రజా భవన్లో నేడు జరిగిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు.

-మిగతా2లో

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో రేవంత్ భేటీ

-2లో





## అమిత్ షాతో పవన్ కల్యాణ్ భేటీ


అక్షర విజేత, న్యూ ఢిల్లీ :

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు.. విజయవాడ నుంచి విమానం లో నేటి సాయత్రం ఢిల్లీ కి వెళ్ళారు. పవన్. అక్కడ నుంచి ఆయన నేరుగా కేంద్ర

-మిగతా2లో

## పోలీస్ వ్యవస్థను నెలలో గాడిన పెడ్తాం

### ముఖ్యమంత్రి చంద్రబాబు



అక్షర విజేత, అమరావతి

అమరావతి సోషల్ మీడియాలో పోస్టులపై ఏపీ కేబినెట్‌లో కీలక చర్చ జరిగింది. సోషల్ మీడియాలో పోస్టులపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చర్చను లేవనెత్తారు. కొంత మంది వైసీపీ నేతలు మళ్లీమళ్లీ పోస్టులు పెడుతున్నారని.. వారిపై ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు తీసుకోవట్లేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కేబినెట్ సమావేశంలో పేర్కొన్నారు.

-మిగతా2లో

## భారీ కుంభకోణానికి రేవంత్ సర్కారు ప్లాన్

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



- ఆ కుంభకోణాలన్నీ ప్రజలకు తెలియజేస్తాం
- ఐఏఎస్ అధికారులు రిస్క్ చేయొద్దు
- కేసీఆర్ ఎంతో గొప్పగా పనిచేశారు
- పొంగులేటి అనుకూల కంపెనీకి మూసీ కాంట్రాక్ట్ ఇస్తారా?
- గోదారి నీళ్లను మూసీకి తరలించే ప్రాజెక్టు
- 11 కోట్లతో మేమే అన్నింటినీ సిద్ధం చేశాం..
- ఇప్పుడు 5,500 కోట్ల ఖర్చుకు టెండర్? వేస్తున్నారు

అక్షర విజేత, హైదరాబాద్ :

భారీ కుంభకోణానికి సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ తెరతీసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ .. కాళేశ్వరం నీళ్లను గండిపేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట, దీనికోసం5,500 కోట్లు ఖర్చు చేస్తారట.. ఇది మరో కుంభకోణమని ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు 11 వందల కోట్లతో అన్ని సిద్ధం చేశామని అన్నారు. కానీ, పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని 5,500 కోట్లకు పెంచారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చుకున్నారని చెప్పారు.

-మిగతా2లో

# అమిత్ షాతో పవన్ కల్యాణ్ భేటీ

హెూమ్ మంత్రి కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం అమిత్ షా తో సమావేశమయ్యారు.సహకా . అలాగే రాష్ట్రానికి రావాల్సిన నిధుల అంశం ఇరువురి మధ్య చర్చకు వచ్చింది.ఇక రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారి పవన్ అమిత్‌షాతో సమావేశమయ్యారు.

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో రేవంత్ భేటీ

అక్షర విజేత, హైదరాబాద్ :

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ బుధవారం అయ్యారు. రాజ్‌భవన్‌లో జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీలో సీఎం వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు కూడా ఉన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, నేటి నుంచి ప్రారంభమైన కులగణన వివరాలను గవర్నర్‌కు సీఎం వివరించారు. ఈ ప్రక్రియకు సంబంధించి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, సర్వే తీరు, పూర్తి స్థాయి వివరాలను గవర్నర్‌కు అందించారు.కులగణన అంశంతో తెలంగాణ దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు.సమగ్ర సర్వేను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా తన సోదరుడి కూతురు వివాహానికి గవర్నర్‌ను రేవంత్ ఆహ్వానించారు.

# సామాజిక న్యాయం కోసం కుల గణన

హైదరాబాద్ కుల గణన దేశ సామాజిక ముఖచిత్రాన్ని మార్చే సాహసమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టడం ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.. కుల గణనపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన కార్యక్రమం తెలంగాణ వ్యాప్తంగా ఇవాళ ప్రారంభమైందని తెలిపారు. అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్న రేవంత్ అందరూ కుల గణన సర్వేకు సహకరించాలని కోరారు.. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనకు సంబంధించిన వీడియోను పోస్ట్ చేశారు. ఆకాశం –భూమి ఏకమై, అవకాశాల్లో సమానత్వం, అణగారిన వర్గాల సామాజిక న్యాయం కోసం చేస్తోన్న యజ్ఞం ఇదని తెలిపారు. అలాగే నేడు తెలంగాణ గడ్డ పై మొదలై.. రేపు రాహుల్ సారథ్యంలో దేశ సామాజిక ముఖచిత్రాన్ని మార్చే సాహసం ఇది అని వ్యాఖ్యానించారు.

# అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఘన విజయం

గత కొన్ని నెలలుగా ప్రపంచం మొత్తం ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో రిపబ్లికన్ పార్టీ తిరుగులేని విజయాన్ని దక్కించుకుంది. ఇప్పటికే డొనాల్డ్ ట్రంప్ 270 మేజిక్ ఫిగర్‌ను దాటేసి దూసుకెళ్తున్నారు. తాజాగా విస్కాన్సిన్‌లో విజయంతో ఇప్పటివరకు డొనాల్డ్ ట్రంప్ 277 ఎలక్టోరల్ ఓట్లు సాధించగా.. కమలా హారిస్ 224 సీట్లు సాధించారు. ఇక కీలకమైన 7 స్వింగ్ స్టేట్స్‌లో నాలుగింటిని ట్రంప్ కైవసం చేసుకోగా.. మరో మూడింటిలో ఆధిక్యంలో దూసుకెళ్తున్నారు. ఇప్పటికే 277 ఎలక్టోరల్ ఓట్లు దక్కించుకున్న ట్రంప్‌కు.. మరో 30 ఓట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు. రిపబ్లికన్ పార్టీ 315 ఎలక్టోరల్ ఓట్లు గెలుచుకుంటుందని ఇప్పటికే డొనాల్డ్ ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు.

అమెరికా అధ్యక్ష పీఠం దక్కించుకునేందుకు కీలక స్వింగ్ స్టేట్స్‌లో జార్జియా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ రాష్ట్రాలు ఇప్పటికే ట్రంప్ ఖాతాలో పడ్డాయి. ఇక మిగిలిన మరో మూడు స్వింగ్ స్టేట్స్ మిషిగన్, ఆరిజోనా, నెవడా రాష్ట్రాల్లో ట్రంప్ ముందజలో దూసుకెళ్తున్నారు. ప్రస్తుతం డొనాల్డ్ ట్రంప్.. జార్జియా, పెన్సిల్వేనియా, నార్త్ కరోలినా, కాన్సస్, అయోవా, మోంటానా, యుటా, నార్త్ డకోటా, వయోమింగ్, సౌత్ డకోటా, నెబ్రాస్కా, ఓక్లహోమా, టెక్సాస్, ఆర్కాన్సాస్, లూసియానా, ఇండియానా, కెంటకీ, టెన్నెసీ, మిస్సోరి, మిసిసిపి, ఒహాయో, వెస్ట్ వర్జీనియా, అలబామా, సౌత్ కరోలినా, ఫ్లోరిడా, ఐడహెూ, విస్కాన్సిన్ రాష్ట్రాలను దక్కించుకున్నారు.

మరోవైపు.. అమెరికా ఎన్నికల ఫలితాల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి, ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్.. 224 ఎలక్టోరల్ సీట్లను మాత్రమే దక్కించుకుని వెనుకబడ్డారు. కాలిఫోర్నియా, ఒరెగన్, వాషింగ్టన్, న్యూ మెక్సికో, వర్జీనియా, ఇల్లినోయీ, న్యూజెర్సీ, మేరీల్యాండ్, వెర్మాంట్, న్యూయార్క్, కనెక్టికట్, డెలవేర్, మసాచుసెట్స్, రోడ్ ఐల్యాండ్, కొలరాడో, హవాయి, న్యూహ్యాంప్‌షైర్, మిన్నెసోటా, డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా రాష్ట్రాలు కమలా హారిస్ ఖాతాలో పడ్డాయి.

అమెరికాకు మళ్లీ స్వర్ణయుగం.. విజయం తర్వాత ట్రంప్ హామీ

**డొనాల్డ్ ట్రంప్ గెలిచిన రాష్ట్రాల్లో వచ్చిన ఎలక్టోరల్ ఓట్లు**

టెక్సాస్ 40, ఫ్లోరిడా 30, పెన్సిల్వేనియా 19, ఒహాయో 17, నార్త్ కరోలినా 16, జార్జియా 16, టెన్నెసీ 11, ఇండియానా 11, విస్కాన్సిన్ 10, మిస్సోరి 10, అలబామా 9, సౌత్ కరోలినా 9, కెంటకీ 8, లూసియానా 8, ఓక్లహెూమా 7, ఆర్కాన్సాస్ 6, అయోవా 6, కాన్సస్ 6, మిసిసిపి 6, యుటా 6, వెస్ట్ వర్జీనియా 4, మోంటానా 4, ఐడహెూ 4, నెబ్రాస్కా 4, వయోమింగ్ 3, నార్త్ డకోటా 3, సౌత్ డకోటా 3, మైన్ 1



**కమలా హారిస్ గెలిచిన రాష్ట్రాల్లో వచ్చిన ఎలక్టోరల్ ఓట్లు**

కాలిఫోర్నియా 54, న్యూయార్క్ 28, ఇల్లినోయీ 19, న్యూజెర్సీ 14, వర్జీనియా 13, వాషింగ్టన్ 12, మసాచుసెట్స్ 11, మేరీల్యాండ్ 10, కొలరాడో 10, మిన్నెసోటా 10, ఒరెగాన్ 8, కనెక్టికట్ 7, న్యూమెక్సికో 5, హవాయి 4, న్యూహ్యాంప్‌షైర్ 4, రోడ్ ఐల్యాండ్ 4, డీసీ 3, డెలవేర్ 3, వెర్మాంట్ 3, మైన్ 1, నెబ్రాస్కా 1. ఇంకా నెవడా 6, మిషిగన్ 15, మైన్ 2, ఆరిజోనా 11, అలస్కా రాష్ట్రాల్లో 3 ఎలక్టోరల్ ఓట్లు ఉండగా.. వాటి ఫలితాలు వెల్లడించాల్సి ఉంది.

## ట్రంప్‌నకు మోదీ శుభాకాంక్షలు

మోదీ ట్రంప్‌నకు భారత ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'చారిత్రక విజయాన్ని సాధించిన నా స్నేహితుడికి హృదయపూర్వక శుభాకాంక్షలు. భారత్ – అమెరికా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు వేచి చూస్తున్నా. మన ప్రజల అభ్యున్నతి కోసం, ప్రపంచ శాంతి, సుస్థిరత, శ్రేయస్సుని ప్రోత్సహించేందుకు కలిసికట్టుగా పని చేద్దాం' అంటూ మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అనేక దేశాధినేతలు సైతం ట్రంప్‌నకు శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీస్ వ్యవస్థను నెలలో గాడిన పెడ్తాం

కొంత మంది పోలీసులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్‌కు వత్తాసు పలికిన కొంతమంది అధికారులు ఇప్పుడు కూడా కీలక పోస్టుల్లో ఉన్నారన్నారు. ఇలా అయితే ఎలా అని ప్రశ్నించారు.కొంత మంది ఎస్పీలకు ఫోన్ చేసినా రియాక్టు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కింది స్థాయిలో ఉన్న డీఎస్పీలు, సీఐలపై నెపం నెట్టి తప్పించుకుంటున్నారని మండిపడ్డారు. ఇంట్లో మహిళల పైనా పోస్టులు పెడితే ఊరుకోవాలా? అందువల్లే తాను రియాక్ట్ అవ్వాల్సి వచ్చిందని పవన్ అన్నట్లు చెప్పారు. దీనిపై స్పందించిన చంద్రబాబు గత ప్రభుత్వం నుంచే పోలీసులు ఇలా తయారయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలపై ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటూ నెల రోజుల్లో వ్యవస్థను గాడిన పెడదామని సీఎం స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అసత్య పోస్టులను ఇకపై ఉపేక్షించేది లేదన్నారు.

# ఏపీలో బాధ్యతలు స్వీకరించిన ఆమ్రపాలి



అక్షర విజేత, హైదరాబాద్ :

ఏపీ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ వైస్–ఛైర్మన్, ఎండీగా ఐఏఎస్ ఆమ్రపాలి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్‌తో సమావేశమయ్యారు. తెలంగాణ హైకోర్టు తీర్పుతో ఆమ్రపాలి ఏపీకి వచ్చి రిపోర్ట్ చేశారు. ఆమ్రపాలి తండ్రి వెంకటరెడ్డి ఆంధ్రా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పని చేశారు. ఆమె విద్యాభ్యాసం విశాఖలో సాగింది. 2010లో ఆమె ఐఏఎస్ కు సెలెక్ట్ అయ్యారు.

# డ్వాక్రా గ్రూపులకు భారీగా రుణాలు

అక్షర విజేత, హైదరాబాద్ :

"కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలి. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలి. ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది. అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉంది. హైదరాబాదులో 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించాం. వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలి. అని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.మహిళల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వమే బస్సులు కొనుగోలు చేసి వారికి లీజుకు ఇవ్వాలని ఆలోచన సైతం చేస్తున్నట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, మధ్యతర పరిశ్రమ క పార్కులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కేంద్రాల్లో మహిళలకు ప్రత్యేకంగా కేటాయింపులు చేస్తున్నట్టు




తెలిపారు. బ్యాంకర్లు విశాలా దృక్పథం గొప్ప హృదయంతో సహకరిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుంది అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు 12 వేల కోట్ల పైగా టర్నోవర్ చేస్తున్నారు.. ఇదే సమయంలో గిరిజన ప్రాంతాల్లోని సంఘాలు సుమారు 200 కోట్ల వరకు తీసుకున్న రుణాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారు. వారు తీసుకున్న రుణాలు మాఫీ చేయడం లేదంటే వన్ టైం సెటిల్మెంట్ చేసే అవకాశాన్ని పరిశీలించాలని తెలిపారు.హైదరాబాదులో 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించామన్నారు భట్టి, వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యవసాయం తర్వాత పెద్ద సంఖ్యలో ఉపాధి కల్పించేది సూక్ష్మ, మధ్యతర పరిశ్రమలే అని అన్నారు. పెద్ద సంఖ్యలో ఇండస్ట్రియల్ పార్కులు తీసుకువస్తున్నామని, , బ్యాంకర్లు సహకరించాలని కోరారు.

హైడ్రా గురించి ఆందోళన వద్దు..

బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తాయని వివరించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సరస్సులు ఆక్రమించుకోకుండా చూస్తుందని బ్యాంకర్లకు వివరించారు.ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణను గొప్ప రాష్ట్రంగా, ప్రోగ్రెసివ్ స్టేట్‌గా ముందుకు తీసుకువెళ్లాలనుకుంటున్నామన్నారు.. బ్యాంకర్లు విస్తరించాలని కోరుకుంటున్నామని.. బ్యాంకర్లు పెరిగితే రాష్ట్రం పెరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కే.రామకృష్ణారావు, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, సెర్ప్ సీఈఓ దివ్యదేవరాజన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# భారీ కుంభకోణానికి రేవంత్ సర్కారు ప్లాన్

ఐఏఎస్ అధికారులు రిస్కు చేయొద్దు

ఐఏఎస్ అధికారులు రిస్కు తీసుకోవద్దని కేటీఆర్ సలహా ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే తాము అధికారంలోకి వచ్చాక విచారణ ఎదుర్కోవలసి ఉంటుందని, ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా తమకు తెలుసని చెప్పారు..

కుంభకోణాలను ప్రజలకు వివరిస్తా

ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని, కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. దాన్ని కూడా మేఘాకు ఇవ్వడానికి సిద్ధం చేసుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్ర కు మూటలు పోయాయని, ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని పేరుపెట్టిన మీరు ఆ సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం కుంభకోణాలను ప్రజలకు ముందే వివరిస్తున్నానని తెలిపారు. ఎందుకు మీరు ఈ దోపిడీలు చేస్తున్నారో మాకు తెలుసని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు చేస్తే అధికారుల ఉద్యోగాలు కూడా పోతాయని హెచ్చరించారు.

కేసీఆర్ ఎంతో గొప్పగా పనిచేశారు

సాగు నీటి రంగంలో కేసీఆర్ ఎంతో గొప్పగా పనిచేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశంలో ఎవరూ చేయని విధంగా కాళేశ్వరం కట్టారని తెలిపారు. వాయు వేగంతో తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు కేసీఆర్ నిర్మించారని గుర్తు చేశారు. కానీ అప్పట్లో మేఘా ఇంజనీరింగ్ సంస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా కమీషన్ల కోసమే అంటూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి మాట్లాడారని తెలిపారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కూడా మేఘా కృష్ణారెడ్డిని పొలిటికల్ మాఫియా అంటూ కామెంట్ చేశారని చెప్పారు. ఏ కంపెనీని ఆంధ్రా కంపెనీ అన్నారో.. ఏ కంపెనీని ఈస్ట్ ఇండియా అన్నారో, ఏ కంపెనీ అరాచక కంపెనీ అన్నారో ఆ కంపెనీపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు.

సుంకిశాల ద్వారా హైదరాబాద్‌కు నీళ్లు

హైదరాబాద్‌కు నీళ్లు తీసుకురావటానికి సుంకిశాల ప్రాజెక్ట్ చేపట్టామని కేటీఆర్ తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం, మున్సిపల్ మంత్రి కూడా అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్ట్ ను పట్టించుకోవడం లేదని అన్నారు. సుంకిశాలలో మేఘా కంపెనీ క్రిమినల్ నెగ్లిజన్స్ కారణంగా రిటైనింగ్ వాల్ కూలిపోయిందని తెలిపారు. ఈ విషయాన్ని అసలు బయటకు తెలియకుండా ముఖ్యమంత్రి సహా ప్రభుత్వం దాచి పెట్టిందని మండిపడ్డారు. ఎందుకు దాచి పెట్టారో చెప్పాలంటూ గతంలోనే డిమాండ్ చేశానని ఆయన గుర్తు చేశారు.

## పొంగులేటి అనుకూల కంపెనీకి మూసీ కాంట్రాక్ట్ ఇస్తారా?

మంత్రి పొంగులేటికి సంబంధించిన కంపెనీకి మూసీ కాంట్రాక్ట్ పనులు ఇస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధన ఉందన్న విషయాన్ని అసలు తెలుసా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రి అయిన బండి సంజయ్ ఎందుకు దీని మీద మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మోదీ ఇతర రాష్ట్రాల్లో తెలంగాణ గురించి మాట్లాడతాడు. కానీ ఇక్కడ ఎలాంటి చర్యలు ఉండవని విమర్శించారు. బావమరిదికి అమృత్ టెండర్లు.. మేఘా, రాఘవ సంస్థలకు ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి పంచుతున్నారని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ మీదికి మాత్రమే ఈడీ, విజిలెన్స్ అంటూ వస్తారా? అని నిలదీశారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులకు సంబంధించి వాళ్లు మాట్లాడారు.. వీళ్లు మాట్లాడారు ఎందుకు అని ప్రశ్నించారు. మేఘా సంస్థ చేసిన పనికి దేశమంతా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు .

# నూతన హెూటల్‌ను ప్రారంభించిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ



అక్షర విజేత సిద్దిపేట

బుధవారం రోజు సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామం లో కాంగ్రెస్ నాయకులు మల్లేశ యాదవ్ నూతన హెూటల్ ను సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి ముఖ్య అతిథి గా పాల్గొని హెూటల్ ను ప్రారంభించాడు. నూతన హెూటల్ పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెూటల్ యాజమాని మల్లేష్ యాదవ్ హరి కృష్ణ ని ఘనంగా సన్మానించారు . పూజల హరి కృష్ణ మాట్లాడు తూ హెూటల్ యజమాని కి శుభాకాంక్షలు తెలుపుతూ హెూటల్ బాగా నడవాలని హెూటల్ రోజు రోజు కు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలీముద్దీన్ మహిళా జిల్లా అధ్యక్షులు ముద్దం లక్ష్మి,పూజల గోపి కృష్ణ. మంద పాండు, కొంగ సాంబమూర్తి, చెంది శ్రీనివాస్,జనార్దన్ రెడ్డి, నవీన్ ముదిరాజ్, అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు గుర్రం అంజిరెడ్డి,రాములు పుల్లూరు దేవస్థాన చైర్మన్ కనకయ్య పాల్గొన్నారు.

### లిహై టెన్షన్ విద్యుత్ స్తంభాల నిర్మాణం

# ఆపివేయాలిగణేష్ పల్లి గ్రామస్థులు

అక్షర విజేత గజ్వేల్ :



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం గణేష్ పల్లి గ్రామంలో హై టెన్షన్ విద్యుత్ స్తంభాలు నిర్మాణం చేస్తున్నారు బుదవారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ మంజుల శ్రీరాములు,యువ నాయకుడు రామరాజు మాట్లాడుతూ గణేష్ పల్లి గ్రామం మధ్యలో నుండి భారీ హై టెన్షన్ విద్యుత్ స్తంభాలు నిర్మాణం చేస్తే ప్రజలకు ఇబ్బందిగా మారుతుందని ఇప్పటికే గ్రామం లో విద్యుత్ స్తంభాలతో వాహనాలకు ఇబ్బందిగా మారిందని, పాత స్తంభాలు కాకుండా మళ్ళీ కొత్తగా భారీ హై టెన్షన్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడానికి గుంతలు తీస్తున్నారని దయచేసి విద్యుత్ అధికారులు గ్రామం మధ్య నుండి కాకుండా గ్రామం బయట నుండి ఈ హై టెన్షన్ విద్యుత్ టవర్ల నిర్మాణం ఏర్పాటు చేయాలని, విద్యుత్ టవర్ల నిర్మాణం వల్ల భవిష్యత్తు తరాలకు ప్రమాద భరితంగా మారుతుందని దయచేసి గ్రామం వెలుపల నుండి విద్యుత్ టవర్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు విన్నవించారు.



# 108 సంస్థలో ఈఎంటి ఉద్యోగాల నియమాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట్ జిల్లా ఫోగ్రామ్ మేనేజర్ జనార్దన్ మరియు ఇన్చార్జ్ ఈఎంఈ అఫ్రోజ్ ఆధ్వర్యంలో ఈఎంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టుల ఉద్యోగాల నియమా కాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు 108 సంస్థ సిద్దిపేట్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఇన్చార్జి ఈఎంఈ బుధవారం రోజున ఒక ప్రకటనలో మాట్లాడుతూ 108 అంబులెన్స్ వాహనంలో ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సంస్థ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టుల ఉద్యోగాల నియమకాల కొరకు హరత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతూ అదే రోజు ఇంటర్వ్యూలు సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావలసిన అర్హత బిఎస్సి నర్సింగ్ బీఎస్సీ లైఫ్ సైన్స్ జి.ఎన్.ఎం బీఎస్సీ డి ఎం ఎల్టి . బీఫార్మసీ విద్యా అర్హతలు ఉండి వయస్సు 20 సంవత్సరాలు నుండి 35సంవత్సరముల లోపు గల అభ్యర్థులు నవంబర్ 8 నా శుక్రవారం రోజున ఉదయం 10 నుండి సాయంత్రం 2గంటల వరకు సిద్దిపేట పట్టణంలోని బురుజు దగ్గర పాత ఎం సి హెచ్ హాస్పిటల్ దగ్గర స్వచ్ఛ బడిలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నాము. తదుపరి సమాచారం కోసం. మొబైల్ నంబర్ 9000650045. 9100799165.9154518139

# వరి కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించాలి



### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 2024-25 సీజన్ కు సంబంధించిన వరి కొనుగోలుపై బుధవా రం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో అధికా రులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లా వ్యాప్తంగా వరిని కొనుగోలు చేసేందుకు వీలుగా 126 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతులు పండించిన ధాన్యం గ్రేడ్- ఏ రకానికి 2320 రూపాయలు, సాధారణ రకానికి 2300 రూపాయలు అదే విధంగా సన్న రకం ధాన్యానికి అదనంగా 500 రూపాయలు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. 126 వరి కొనుగోలు కేంద్రాలకు గాను 34 ఐకెపి, 61 పిఎసిఎస్, 31 డీసీఎంఎస్ ఏజెన్సీల ద్వారా 108 కేంద్రాల్లో దొడ్డు రకం వరి ధాన్యం, 18 కేంద్రాల్లో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులు ఆరబెట్టిన, చెత్త, తేమ లేకుండా ధాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చే విధంగా రైతులకు సూచించాలని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలతో పాటు గోనె సంచులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కేంద్రాల్లో రైతులందరూ రైస్ మిల్లర్లతో అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో ఉంటూ వరి కొనుగోలును వేగవంతం చేస్తూ, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరే విధంగా వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు.



# కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్



అక్షర విజేత మామడ:

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మండలంలోని న్యూ సాంఘ్వి లో ఇంటింటి సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే సమయంలో ప్రజలు తమ ఇంటి వద్ద అందుబాటులో ఉండి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, ఎఎస్వో హరీశ్ ఉన్నారు.

# మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన మెతుకు ఆనంద్, మహేష్ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్, పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా వికారాబాద్, పరిగి అదే విధంగా రాష్ట్రంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాల గురించి సుదీర్ఘంగా చర్చించామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు.

# నూతన చట్టాల గురించి అవగాహన

- అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి.
- చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు.
- గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు.
- నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది.
- సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి : త్రీటౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్

అక్షర విజేత సిద్దిపేట

సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలి. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలి.

ఫైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత,




సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి. అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మధుమోహన్, అధ్యాపకులు,సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలి





**అక్షర విజేత సిద్దిపేట**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సామజిక, విద్యా, ఉగ్యోగ, రాజకీయ మరియు కుల గణనలో భాగంగా సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలో నిర్వహించిన సర్వేను బుధవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వేకు క్షేత్రస్థాయిలో ఏమైనా ఉన్నాయా అని సిబ్బందిని అడిగి సర్వే చేస్తున్నతీరును పరిశీలించి ఇంటియజమానులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని అన్నారు.

బుధవారం రోజు నుండి 8 తారీకు మూడు రోజులు హౌస్ సర్వే నిర్వహించి యజమానుల పేర్లను నమోదు చేసి ఇంటింటికీ స్టిక్కర్ అతికించడం జరుగుతుందని, 9వ తేదీ నుండి ప్రభుత్వం రూపొందించిన నిర్దిష్టమైన ఫారంలో ఇంటిలోని ప్రతి ఒక్కరి సమగ్ర సామాజిక, విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ మరియు కులగణన నిర్వహించడం జరుగుతుందని ప్రజలు మీకు సంబంధించిన సంపూర్ణ సమాచారాన్ని మీ వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించాలని అన్నారు. ఇంటింటి సర్వే చేసేందుకు జిల్లాలలో 2538 మంది ఎన్యూమరేటర్లను, 252 మంది సూపర్వైజర్లను నియమించడం జరిగిందని ఈ సర్వేను పర్యవేక్షించేందుకు మండల స్థాయిలో తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీలు, నియోజకవర్గంలో స్థాయిలో ప్రత్యేక అధికారులు, డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు మరియు జిల్లా ఓవరాల్ గా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు. ఈనెలాఖరులోగా సర్వే పూర్తి చేసి ఏరోజుకారోజు సర్వే వివరాలను ఆన్లైన్ లో పొందుపరచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ తాసిల్దార్ వెంకట్ రెడ్డి, సర్వే సూపర్వైజర్, ఎన్యూమరేటర్ ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి




**అక్షర విజేత మోమిన్ పెట్**

మోమిన్ పెట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం. స్పీకర్ ఆదేశాల మేరకు. ముఖ్యఅతిథిగా వచ్చిన మర్పల్లి మార్కెట్ చైర్మన్ మహేందర్ రెడ్డిగారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు.శంకర్ యాదవ్ మాట్లాడుతూ. ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారికి ఎంత ఆసరాగా నిలుస్తుందని శంకర్ యాదవ్ అన్నారు .అలాగే రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం లో ముందుకెళ్తుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి.మండలంలోని ప్రతి గ్రామాల వారు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శంకర్ యాదవ్ ఏఎంసి డైరెక్టర్ వెంకటేష్. ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ. సురేందర్ సుభాష్ గౌడ్ మణెయ్య సిరాజ్. మలయ్య. బంధయ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు




# సమగ్ర సర్వేకు ప్రజలు అధికారులకు సహకరించాలి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

జిల్లా లో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కు ఇండ్లకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.

బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 26 ఇష్కాన్ బాది కాలనీలో , వికారాబాద్ మండలం గొట్టిముక్కుల గ్రామం లో సమగ్ర కుటుంబ సర్వే ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. , ఒక ఇంటిలో ఎంత మంది కుటుంబ సభ్యులు, ఎన్ని కుటుంబాలు ఉన్నాయని వివరాలు అడిగి తెలుసు కున్నారు.ఇంటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక,



విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు .ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ,ఈరోజు నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని అన్నారు సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని తెలిపారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని తెలిపారు. జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సమగ్ర సర్వే విషయంపై విస్తృతంగా టామ్ టామ్ వేయించాలని ఆదేశాలు జారీ చేశారు. సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఆకస్మికతనిఖీల ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ఏం పి డి ఓ, తహసీల్దార్,ఎన్యుమరేటర్లు తదితరులు ఉన్నారు.

## పత్తి మిల్లు ప్రారంభించిన మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి

**అక్షర విజేత మోమిన్ పెట్**



మోమిన్ పెట్ మండల్ పరిధిలోని కాటన్ మిల్ ప్రారంభించిన మర్పల్లి వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో కాటన్ మిల్లు ప్రారంభించడం జరిగింది. ముఖ్యఅతిథిగా వచ్చిన. మర్పల్లి మార్కెట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపయోగపడు తుంది మధ్యవర్తులు దళారుల చేతిలో మోసపోకుండా నేరుగా మిల్లుకు తీసుకురావడం ద్వారా ఎన్నో లాభాలు ఉన్నాయి మోమిన్ పేట్ మర్పల్లి మండల్ వారికి ఎంతో లాభం జరుగుతుంది. కాబట్టి నేరుగా పత్తి మిల్లుఅమ్ముకోవడం ద్వారా రైతు అకౌంట్లో డబ్బులు రావడం జరుగుతుంది.రైతుకు ఆధార్ కార్డు లింక్ ఉన్న అకౌంట్లో డబ్బులు రావడం జరుగు తుంది. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శంకర్ యాదవ్ ఏఎంసి డైరెక్టర్ వెంకటేష్. ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ. సురేందర్ సుభాష్ గౌడ్ మణెయ్య సిరాజ్. మలయ్య. బంధయ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్‌కు సైబర్ క్రైమ్‌పై అవగాహన

**అక్షర విజేత సిద్దిపేట**

- సైబర్ జాగృతి దివస్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్.
- ఫేక్ యుఆర్ఎల్ స్కాం, డిజిటల్ అరెస్ట్, జాబ్ ఫ్రాడ్, సోషల్ మీడియా ఫ్రాడ్ లాంటి అంశాలపై అవగాహన.
- ఉత్సాహంగా పాల్గొన్న సీనియర్ సిటిజన్స్.

బుధవారం రోజు సైబర్ జాగృతి దివస్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ సందర్భంగా సిద్దిపేట పట్టణ సీనియర్ సిటిజన్స్ మరియు రిటైర్ ఉద్యోగులకు సిద్దిపేట ఆర్డిఓ కార్యాలయ ఆవరణలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమం కార్యక్రమం నిర్వహించిన సిద్దిపేట సైబర్ క్రైమ్ ఏసీపీ శ్రీనివాస్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సీనియర్ సిటిజన్స్, విశ్రాంతి ఉద్యోగులపై సైబర్ నేరగాళ్లు సైబర్ నేరాలు చేస్తున్నారు.ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఉపయోగిస్తున్న అంశాలు ఫేక్ యు ఆర్ ఎల్ స్కాం, డిజిటల్ అరెస్ట్, ఇంప్రెషన్మెంట్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ తెలియని వ్యక్తులకి బ్యాంక్ అకౌంటు వివరాలు పంచుకోవడం వల్ల జరిగే నేరాలు. లోన్ ఆప్స్ పైన జరిగే నేరాలు.

డిజిటల్ అరెస్ట్ పైన జరిగే నేరాలు. సైబర్ ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే సైబర్ జాగరూకత దివస్ బాగం గా ఈ నెల ప్రత్యేకంగా సీనియర్ సిటిజన్స్ కోసం నిర్వహించడం జరిగినది. సీనియర్ సిటిజన్స్ సైబర్ నేరాల గురించి అడిగిన అంశాలను నివృత్తి చేయడం జరిగింది. అదేవిధంగా 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ జరిగి డబ్బులు కోల్పోయిన ఎడల వెంటనే 1930 కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎంత తక్కువ సమయంలో ఫిర్యాదు చేసినట్లయితే అంత ఖచ్చితంగా డబ్బులు తిరిగి పొందవచ్చని తెలిపారు.




# ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించిన సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్



**అక్షర విజేత సిద్దిపేట**

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు రాజీవ్ రహదారి ఎక్కేటప్పుడు చాలా జాగ్రత్తగా ఎక్కాలని రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున రోడ్డుకు ఇరువైపులా వాహనాలు వెళుతున్నాయా లేదా చూసుకొని రోడ్డు దాటాలని సూచించారు.రాంగ్ రూట్లో రాకుండా చూసుకోవాలని రాంగ్ రూట్లో రావడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు పోగొట్టుకునే అవకాశం ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లో రాంగ్ రూట్లో రాకుండా వాహనాలను అదుపు చేయాలని సూచించారు. కొంతమంది రాంగ్ రూట్లో వస్తున్నారని రాంగ్ రూట్లో వచ్చే వారిపై ఎం వి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చిన్నదైనా పెద్దదైనా రోడ్డు ప్రమాదం చాలా మంది జీవితాలను విచ్ఛిన్నం చేస్తుంది. వాహనదారులు డాబా యజమానులు వర్కర్లు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ మధ్యకాలంలో మానవతప్పిదం ఓవర్ స్పీడ్ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని సూచించారు.ఈ కార్యక్రమంలో రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్లు టూ టౌన్ ఎస్ఐ వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సంజీవరెడ్డి మరియు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబసర్వే ను పరిశీలించిన తాసిల్దార్ ఎంపీడీవో...

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

పెద్ద శంకరంపేట్ మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట తో పాటు గ్రామాలలో బుధవారం ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పేట మండల తాసిల్దార్ గ్రేసి బాయ్.. ఎంపీడీవో రఫిక్. ఉన్నిసా తదితర అధికారులు పరిశీలించారు.. ఇంటింటికి తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో సంబంధిత అధికారులు కుటుంబ యజమానుల పేర్లు నమోదు చేసుకోవడంతో పాటు ఇంటింటికి సమగ్ర సర్వే స్టిక్కర్లను అంటించారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ ఆర్ ఐ శరణప్ప. పంచాయతీ కార్యదర్శులు తదితర అధికారులు పాల్గొన్నారు.





# రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి
- రైతులు దళారుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దు
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్
- సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేష్ గౌడ్





అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని దామరకుంట,మర్కూక్ మండల కేంద్రంలో బుధవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ కనుకయ్య గౌడ్,సిద్దిపేట జిల్లా ఉపా అధ్యక్షుడు బబ్బూరి మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా తాండ కనకయ్య గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు బబ్బూరి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులు దళారుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు.అదేవిధంగా పంట చేతికి రాకముందే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయం అని అన్నారు.గత ప్రభుత్వంలో రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని రైతులను ఇబ్బంది పెట్టారని అన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టకుండా రైతుల ఖాతాలో కొనుగోలు చేసిన వారం పది రోజులలో రైతుల ఖాతాలో డబ్బులు వేస్తామని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇచ్చామని తెలిపారు.రైతులు తేమ శాతం సరిగా ఉండేటట్టు చూసుకొని బ్యాగులలో ధాన్యాన్ని నింపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రజనీకాంత్,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి,మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్,మాజీ సర్పంచ్ గాయత్రి బాల నర్సయ్య,మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు,దామరకుంట గ్రామ శాఖ అధ్యక్షుడు పత్తి నర్సింలు,పత్తిబాబు,మర్కూక్ గ్రామ శాఖ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,బిజెపి ఉపాధ్యక్షులు కొమురయ్య యాదవ్,నర్సింలు,దేవి రమేష్,అమాలి సంఘ సభ్యులు,నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యం విక్రయించుకొని లబ్ధిపొందాలి



అక్షర విజేత, మోర్తాడ్ :



రైతులు పండించిన వరి ధాన్యం పంటను రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు వరి ధాన్యాన్ని విక్రయించుకొని లబ్ధిపొందాలని మోర్తాడ్ సొసైటీ చైర్మన్ బద్దం కల్లెడ అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, ఎన్.డి.సి.సి.బి మోత్కు భూమన్న, సొసైటీ డైరెక్టర్లు అన్నారు. మోర్తాడ్ మండలంలోని వడ్యాట్ గ్రామంలో బుధవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం అన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, రైతులు పండించిన వరి ధాన్యాన్ని, దళారులకు విక్రయించి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి రైతులు లబ్ధిపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు నంద%శీ% గౌడ్, నాగం పోచన్న, ఎర్రం శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగుల నవీన్, మాజీ ఎంపీటీసీ, గొల్ల రవి, కాంగ్రెస్ నాయకులు పెండెం రవి, బిజీ గంగాధర్, దాప రవి, సొసైటీ కార్యదర్శి కాశీరాం, సొసైటీ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయడం జరుగుతుంది



అక్షర విజేత, మోర్తాడ్ :

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సౌకర్యార్థాన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, గిట్టుబాటు ధర కల్పిస్తుందని ఎఫ్.పి.ఓ చైర్మన్ నాగులపల్లి రాజేశ్వర్, డైరెక్టర్లు తోట చిన్నయ్య, ఆరెపల్లి నరసయ్య, ఏవో వ్యవసాధికారి లావణ్య, సీఈవో ప్రమీలలు అన్నారు. బుధవారం బాల్కొండ మండలంలోని బోదేపెల్లి గ్రామంలో ఎఫ్.పి.ఓ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండించిన ధాన్యాన్ని ఆరబెట్టి, తేమ శాతం లేకుండా చూసుకొని వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చి వికరించుకోవాలన్నారు. రైతులు ఆరుగాలాలు కష్టపడి పండించిన వరి పంట ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్ట పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, రైతులు, ఏఈఓ లు పాల్గొన్నారు.

## దోన్ పాల్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



అక్షర విజేత, మోర్తాడ్ :

మోర్తాడ్ మండలంలోని దోన్ పాల్ గ్రామంలో బుధవారం వరి కొనుగోలు కేంద్రాన్ని మోర్తాడ్ సొసైటీ చైర్మన్ బద్దం కల్లెడ అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, ఎన్.డి.సి.సి.బి డైరెక్టర్ మోత్కు భూమన్న, సొసైటీ డైరెక్టర్లు, కార్యదర్శి కాశిరాం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం క్వింటాలుకు 2300 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించిందన్నారు. ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని వారు రైతులకు విన్నవించారు. రైతులు విక్రయించిన ధాన్యాన్ని డబ్బులను రెండు మూడు రోజుల్లోనే చెల్లిస్తారని అన్నారు. వరి కొనుగోలు కేంద్రాల్లో ఒక కిలో కూడా కడతా తీయడం లేదని వారు రైతులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరస దేవన్న, సొసైటీ డైరెక్టర్ ముత్యాల లక్ష్మణ్, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పరస దేవన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం రవి, మాజీ ఉపసర్పంచ్ రమేష్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముత్యం, మాజీ గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పరస గంగాధర్, గ్రామ రైతులు, సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలు చేస్తున్న అధికారులకు సహకరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కుటుంబానికి సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించాలని సదుద్దేశంతో చేపట్టిన అన్ని సర్వే చేస్తున్న అధికారులకు బాల్కొండ మండల కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాలలో గల కాంగ్రెస్ నాయకులు సర్వేలు చేస్తున్న అధికారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని బాల్కొండ మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పలు గ్రామాలలో అధికారులు నిర్వహిస్తున్నారని, తమ కాంగ్రెస్ నాయకులు సైతం, వెంట ఉంటూ సర్వేలు సక్రమంగా జరిగేలా, అధికారులకు అన్ని విధాలుగా సహకరిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు



అక్షర విజేత, మోర్తాడ్ :

బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో గల బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ముంబాయికి చెందిన వారు విద్యార్థినిలకు రంగోస్తూవ్ వారు నిర్వహించిన పోటీలలో విద్యార్థినిలు ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.ప్రభాకర్ తెలిపారు. కలరింగ్ ఆర్ట్స్, రైటింగ్, (చేతి వ్రాత), పోటీలు నిర్వహించారు. మోర్తాడ్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, బ్రాంజ్ మెడల్, ట్రోఫీలు విజేత విద్యార్థినులకు అందజేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విజేతలైన విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ బృందం, మహిళా ఉపాధ్యాయ బృందం విజేతలైన విద్యార్థినిలకు మెమొంటోళు అందించి అభినందించారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎఫ్ డి సివంటేరు ప్రతాప్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్ :



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో రైతు సమన్వయ కమిటీ మర్కూక్ మండల మాజీ చైర్మన్ సాయి రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమం బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి పాల్గొని సాయి రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మర్కూక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి,గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాస్కర్, వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు నయన్ షరీఫ్,నాయకులు మోర్సు కిషోర్ రెడ్డి, అశోక్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఏడు దొంగతనాల కేసులలో ఇద్దరు నేరస్తులకు 3 సంవత్సరాల జైలు శిక్ష

### - గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్:

గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి కేసు వివరాలు తెలియపరుస్తూ నేరస్తుల వివరాలు జాదవ్ జైరామ్ తండ్రి బిక్కునాయక్,రాథోడ్ జాదవ్ నగేష్ తండ్రి వాలునాయక్,ఇద్దరు నివాసం బీబ్యానాయక్ తండా వాసర గ్రామం,సిర్గాపూర్ మండలం సంగారెడ్డి జిల్లా,సుమారు ఆరు నెలల క్రితం గోవిందాపూర్,వేలూర్ గ్రామాలలో వరుస దొంగతనాలు జరిగినాయి.నూతన టెక్నాలజీ ఉపయోగించి నిందితులు 8 కేసులలో నిందితులుగా వున్నారని తేలడంతో వారి వద్ద నుండి బంగారు ఆభరణాలు రికవరీ చేసి రిమాండ్ చేయడం జరిగింది.పై కేసులలో పరిశోదనపూర్తి చేసి కోర్టు లో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది.ఆ రోజు నుండి ఈ రోజు వరకు కేసు విచారణ కొనసాగింది.బుధవారం రోజు నిదితులపై 7 కేసులలో నేరం రుజువైనందున గజ్వేల్ అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి బి.ప్రియాంక ఇద్దరి నేరస్తులకు 3 సంవత్సరంల జైలు శిక్ష విధించడం జరిగింది.ఇట్టి కేసులలో ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించి త్వరగా నిదితులకి శిక్ష పడేలా చేసిన పి.పి విజయ సుద ను మరియు ఈ కేసులలో ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ అయిన తొగుట సిఐ లతీఫ్,గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి,అప్పటి గౌరారం ఎస్ఐ శివకుమార్,గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి ములుగు ఎస్ఐ విజయ్ కుమార్,కోర్టు కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ లను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఐపీఎస్ అభినందించి త్వరలో రివార్డు అందజేయడం జరుగుతుందని తెలిపినారు.

## సాయి ప్రసన్నను అభినందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి

ఎస్.జి.ఎఫ్ జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు నిజామాబాద్ జిల్లాకు చెందిన సాయి ప్రసన్న ఎంపిక కావడంపై అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రసన్నను అభినందించారు. అక్టోబర్ 26, 27 తేదీలో వికారాబాద్ లో రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీల్లో బాలికల విభాగం అండర్-29 వెయిట్ కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించి, నిజామాబాద్ బోర్గం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న సాయి ప్రసన్న ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి టైక్వాండలో ఘనవిజయం సాధించడం గర్వకారనమన్నారు. ఈనెల 7వ తేదీ నుండి 12వ తేదీ వరకు మధ్యప్రదేశ్ విదిశ లో జరగబోయే ఎస్.జి.ఎఫ్ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికై మన జిల్లా క్రీడాకారిణి సాయి ప్రసన్న జాతీయ స్థాయిలో కూడా మెడల్ సాధించాలని ప్రతి పిల్లలు చదువుతోపాటు క్రీడాల్లో కూడా రాణించాలని మన తెలంగాణకు, మన జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కోచ్ మనోజ్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రసన్న తండ్రి గంగాధర్ పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగిడి మోహన్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్:



మర్కూక్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి అన్నయ్య సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగిడి మోహన్ రెడ్డి సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి అభినందనలు తెలిపారు.వారితో పాటు తాజా మాజీ ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి,బీజేపీ సీనియర్ నాయకులు అంజిరెడ్డి,సంతోష్ కుమార్,సంజీవ్ రెడ్డి,మైసిగారి బాలకృష్ణ,సాయి,విక్కీ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్స్,ఇండ్లను సందర్శించిన ఇన్స్పెక్టర్ వాసుదేవరావు



- సత్ప్రవర్తనతో మెలిగే వారికి, పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది.
- ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకొని సత్ప్రవర్తనతో మెలగాలి.



అక్షర విజేత సిద్దిపేట

ప్రతి ఒక్క రౌడీ షీటర్స్ వివరాలు, మరియు కుటుంబాల వివరాలు మరియు వారి స్నేహితుల వివరాలు, చేసిన నేరాల వివరాలు, వారు చేసిన చివరి నేరం, ప్రస్తుతం వారి జీవన విధానం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ సత్ప్రవర్తనతో ఉండే రౌడీ పోలీస్ సహకారం ఎల్లపుడూ ఉంటుందని, అలాగే మళ్లీ నేరాలకు పాల్పడే రౌడీ షీటర్ల పై పీడి యాక్ట్ నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీషీటర్లు పై నిరంతరం నిఘా కొనసాగుతుందని భూకబ్జాలు సెటిల్మెంట్లు లలో తల దూర్చిన, అల్లర్లకు పాల్పడిన, మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన, చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎటువంటి గొడవలు సృష్టించడం గాని, వేరే వ్యక్తులను రెచ్చగొట్టడం వంటివి చేయకూడదని శాంతి భద్రతలకు, ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగేలాగా ప్రవర్తించ కూడదని శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని, గొడవలు, అల్లర్లు, ఆవాంచనీయ.సంఘటనలకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని మరియు చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోబడునని, నేరస్తుల కదలికలపై పూర్తి నిఘా పెంచడం జరుగుతుందన్నారు.సాధారణ ప్రజల లాగా రౌడీ షీటర్లకు వారి కదలికల పై మరియు కార్యకలాపాలకు నిఘా ఉంటుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని, శాంతియుత వాతావరణానికి భంగం కలిగేస్తే కఠిన చర్యలు తీసుకొవడం జరుగుతుందని, తీవ్రతరమైన నేరాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితిలలో ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రజల భద్రత, శాంతియుత వాతావరణం నెలకొల్పి, నేరాల నియంత్రణే లక్ష్యంగా ముందుకు సాగుతాం అన్నారు. సివిల్ పంచాయితీలలో, భూ పంచాయితీల విషయాలలో కలుగ చేసుకోని బెదిరింపులకు పాల్పడడాలు, ఎక్కడైన నేరాలకు పాల్పడిన, మహిళలపై వేధింపులు చేస్తూ ప్రజలను భయబ్రాంతులకు గురిచేయడంతోపాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, సప్త ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎవరి పని వారు,ఎవరి వ్యాపారాలు వారు,ఎవరి వృత్తి వారు చేసుకుంటూ ప్రశాంతంగా జీవించాలని,ముందు ముందు వీరి పై కూడా పోలీస్ నిఘా ఉంచడం జరుగుతుందనీ,ప్రశాంతంగా బతకాలని, అలాంటి వారికీ పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భవిష్యత్తు లో కూడా ఎలాంటి గొడవలకు వెళ్లకుండా సత్ప్రవర్తన తో మెలగాలని సూచించారు.

# సామాజిక కార్యకర్త బాలకృష్ణ గౌడ్ కు అభినందనలు తెలిపిన ఎమ్మార్వో ఆరిఫా



అక్షర విజేత గజ్వేల్ :

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామ యువ నాయకుడు సామాజిక కార్యకర్త తాండ బాలకృష్ణ గౌడ్ సేవలు అభినందనీయమని మర్కూక్ మండల ఎమ్మార్వో ఆరిఫా అన్నారు.పాములపర్తి గ్రామంలో సామాజిక కార్యకర్త తాండ బాలకృష్ణ గౌడ్ ఇటీవల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. మర్కూక్ మండల ఎమ్మార్వో తాండ బాలకృష్ణ గౌడ్ ఆహ్వానం మేరకు బుదవారం తాండ బాలకృష్ణ గౌడ్ స్వగృహానికి వచ్చారు.ఎమ్మార్వో ఆరిఫా మాట్లాడుతూ సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న తండా బాలకృష్ణ గౌడ్ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ హరి పంతులు, తదితరులు పాల్గొన్నారు.

# కొల్గూర్‌లో మల్లం రాజు విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ



అక్షర విజేత గజ్వేల్ :

గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ మల్లం రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మల్లం రాజు విగ్రహం ఏర్పాటు గాను గ్రామంలోని బాలవికాస్ కేంద్రం సమీపంలో అతని కుమార్తె పూజ,భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మల్లం రాజు కుమార్తె పూజ మాట్లాడుతూ త్వరలో నా తండ్రి మల్లం రాజు విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మగ వ్యక్తి ఆస్తి పంజరం గుర్తింపు





అక్షర విజేత సిద్దిపేట

ఎన్సాన్ పల్లి గ్రామం నందు గల లక్ష్మీ కౌసల్య పెట్రోల్ పంపు వెనుకాల గల బొలగం సురేష్ కుమార్ యొక్క భూమి నందు గుర్తుతెలియని మగ వ్యక్తి యొక్క ఆస్తి పంజారాన్ని గుర్తించనైనది. సుమారు 50-60 సంవత్సరాల వయస్సు గల మగ వ్యక్తి అందాజ 6 నెలల క్రితం చనిపోయినట్లుగా తెలియుచున్నది, మృతుడికి గడ్డం ఉండి, పైదవడ ముందు రెండు పళ్ళు ఊడిపోయి, బూడిద రంగు ప్యాంట్ ధరించి రెండు మడతలు పైకి మడిచి కలదు. మృతుడు అందాజ 6 నెలల క్రితం చనిపోగా ఎవరు చూడనందున పూర్తిగా కుళ్ళిపోయి ఎముకలు మాత్రం కనిపిస్తున్నాయి. భూమి యజమాని బొలగం సురేష్ కుమార్ చూసి ఫిర్యాదు ఇచ్చినందున కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించనైనది. ఎవరైన మృతుడి ఆచూకీ తెలిసిన వారు సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగలరు.

# కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి, ఎమ్మెల్యే



అక్షరవిజేత,మానకొండూర్:

తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణాశాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు కొనుగోళ్లు జరుపుతున్న తీరును వారు పరిశీలించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు తావుండకూడదన్నారు తాలు తరుగు పేరుతో కోతలు విధించడం తగదన్నారు కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలన్నారు కొనుగోళ్ల విషయంలో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు రైతులకు అసౌకర్యం కలిగించకుండా చూడాలన్నారు రేపు కూడా కొనుగోలు కేంద్రానికి వచ్చి పరిశీలిస్తానని ఎమ్మెల్యే చెప్పారు.

# రోడ్లపై ధాన్యాన్ని పోసి ఇతరుల మరణానికి కారణం కావొద్దు



అక్షర విజేత గజ్వేల్ :

రైతులు రోడ్లపై వడ్లు పోయడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి రోడ్లపై వడ్లు చేయకూడదని గజ్వేల్ సిఐ ,బి సైదా అన్నారు.

బుధవారం గజ్వేల్ సిఐ బి సైదా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ బి సైదా మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోయడం వల్ల వాహనదారులు మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక ప్రమాదం జరిగి చనిపోవుచున్నారు. బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి, నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుంది.రోడ్లపై ధాన్యం పోయవద్దని పోలీస్ అధికారులు సిబ్బంది కూడా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించండి

## -జిల్లా ఇంటర్ విద్యాధికారి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ విద్యార్థుల వార్షిక పరీక్షల ఫీజు చెల్లింపు ఇంటర్ బోర్డు ప్రకటించిందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులు ఈ నెల 26వ తేదీ వరకు పరీక్షల ఫీజులు చెల్లించవచ్చని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు పరీక్షల విభాగం నిర్ణయం మేరకు ఆయా గ్రూపుల విద్యార్థుల పరీక్ష ఫీజులను ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయడం జరిగిందని ఆ మేరకు విద్యార్థులు ఫీజులను ఆయా కళాశాలలలో ప్రిన్సిపాల్ ద్వారా చెల్లించవచ్చని తెలియజేశారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల, కేజీబీవీ, ఇతర అన్ని రకాల రెసిడెన్షియల్ విద్యార్థులు ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజులను ఈ నెల 26వ తేదీ లోపల ఎలాంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చని తెలియజేశారు. వంద రూపాయల అపరాధ రుసుము మొదలుకోనీ, 2వేల రూపాయల అపరాధ రుసుముతో డిసెంబర్ 27వ తేదీ వరకు చెల్లించవచ్చని తెలియజేశారు. విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం వార్షిక పరీక్షకు ఒకేషనల్ విద్యార్థులకు 750, ఆర్ట్స్ కోర్సులకు 520 రూపాయలు, సైన్స్ విద్యార్థులకు 750 రూపాయలు చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. మొదటి సంవత్సరంలో ఫెయిల్ అయిన సప్లిమెంటరీ విద్యార్థులు అదనంగా మరో 520 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. మొదటి సంవత్సరం ప్రాక్టికల్ ఫెయిల్ అయిన వారు మరో 250 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు.

# గుండెపోటుతో సీనియర్ జర్నలిస్టు మృతి



అక్షర విజేత, మోర్తాడ్ :

ఆర్మూర్ పట్టణ మున్సిపల్ పరిధిలో గల ఆర్మూర్ పట్టణ కేంద్రంలో నివాసముంటున్న సీనియర్ జర్నలిస్ట్ బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. సీనియర్ జర్నలిస్ట్ రాజేష్ లాల్ జక్రాన్ పల్లి మండలం తొర్లికొండ గ్రామానికి చెందిన వాస్తవ్యులు, కాగా కుటుంబ సభ్యులతో పాటు ఆర్మూర్ పట్టణ కేంద్రంలో నివాసం ఉంటున్నారు. ఆర్మూర్ పట్టణ కేంద్రంలో నివాసముంటున్న సీనియర్ జర్నలిస్టు రాజేష్ సేవాలాల్ ఆయన కుమారుడు సృజన్ ను ఉపాధి నిమిత్తం యూరప్ దేశానికి పంపించేందుకు ఒక ఏజెంట్ ను ఆశ్రయించారు. ఆ ఏజెంటు సృజన్ ను యూరప్ పంపకుండ కజకిస్తానుకు పంపి ఏజెంట్ మోసం చేశారు. యూరప్ దేశానికి తన కుమారుడిని పంపించేందుకు ఏజెంట్ కు 10లక్షల రూపాయలను సైతం అందించారు. దీంతో యూరప్ పంపిస్తానని చెప్పి ఏజెంట్ కజకిస్తాన్ కు పంపించడంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రాజేష్ లాల్ కుమారుడు సుజన్ స్వదేశానికి, స్వగ్రామానికి తిరిగి వచ్చారు. యూరప్ కు పంపిస్తానని చెప్పి తన కుమారుడిని మోసం చేసావని ఏజెంట్ ప్రసాద్ ను సీనియర్ జర్నలిస్ట్ రాజేష్ లాల్ తిరిగి తాము ఇచ్చిన 10 లక్షల రూపాయలను తిరిగి ఇవ్వాలని, సీనియర్ జర్నలిస్టు రాజేష్ లాల్ మోసం చేసిన ఏజెంట్ ప్రసాద్ ను అడిగారు. ఎన్నిసార్లు అడిగినా ఏజెంటు డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో జర్నలిస్టు రాజేష్ మనస్తపానికి గురయ్యారు. దీంతో బుధవారం గుండెపోటుతో మరణించారు. మనస్థాపానికి గురై గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్టు రాజేష్ లాల్ కుటుంబ సభ్యులు, బంధువులు మోసం చేసిన ఏజెంట్ ప్రసాద్ ఇంటి ముందు ఆందోళన చేపట్టారు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పూర్తి సాయి వివరాలను ఆర్మూర్ పోలీసులు సేకరించారు. సీనియర్ జర్నలిస్ట్ రాజేష్ లాల్ మృతి చెందడంతో ఆర్మూర్ పట్టణానికి, ఆర్మూర్ మండల కేంద్రానికి, మున్సిపాలిటీకి, ఆర్మూర్ డివిజన్లోని ఎలక్ట్రానిక్ మీడియజర్నలిస్టు సోదరులు, తెలుగు దినపత్రిక సోదరులు, యూట్యూబ్ జర్నలిస్టు సోదరులు, స్వగ్రామంలో జరిగే అంత్యక్రియలకు తరలివెళ్లి, కన్నీటి వీడ్కోలతో సీనియర్ జర్నలిస్టు రాజేష్ కు అంతిమ కన్నీటితో వీడ్కోలు తెలియజేశారు. జర్నలిస్టు సోదరులు మృతి చెందిన రాజేష్ లాల్ కుటుంబ సభ్యులను పరమర్శించి, సంతాపం తెలియజేశారు.

# టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు సుమన్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిఎన్ఓప సుధాకర్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

: టీఎన్జీఓ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన నశెట్టి సుమన్ కుమార్, కార్యదర్శి శేఖర్ ని కలిసి నిజామాబాద్ జిల్లా టీఎన్ఓఏ అధ్యక్షులు కె.సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయను శుభాకాంక్షలు తెలియజేసారు. వారితో ఉపాధ్యక్షులు ఎల్.రమేష్ నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వినయ్ రాజ్ తదితరులు ఉన్నారు.

# ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలి





## -కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కోరారు. సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు. దర్పల్లి మండలం సీతాయిపేట్ లో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను చూసి, వాటిపై నమోదు చేసిన ఇంటి నెంబరు, ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఎన్యూమరేషన్ బ్లాక్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలోని రికార్డుల ఆధారంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను గుర్తించామన్నారు. ఒక్కో బ్లాక్ కు ఒకరు చొప్పున ఎన్యూమరేటర్లను నియమించామని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే నిర్వహించాల్సిన తీరుపై వారికి శిక్షణ తేదీలలో మూడు రోజుల పాటు హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈ నెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని వివరించారు. సర్వే బృందానికి నిర్ణీత సమాచారాన్ని అందజేస్తూ, జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతానికి అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు.

# బిసి రిజర్వేషన్ల కోసమే ప్రత్యేక కమిషన్ ఏర్పాటు




- 6 నుండి ఇంటింటి కుటుంబ సర్వే
- ఇంటింటికి కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలి
- కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండల ఉపాధ్యక్షుడు మీనేపల్లి శివప్రసాద్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ... కోరిందని నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మీనేపల్లి శివప్రసాద్ అన్నారు. బుధవారం మీనేపల్లి శివప్రసాద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, మన గ్రామాల్లోకి ఇంటింటి కుటుంబ సర్వే చేయడానికి ఎన్యూమారేటర్ అధికారులు వస్తారనీ, వారు మనగూర్చి వొస్తున్నారు కావున వారికి మనము సహకరిచి ... అవకాశాలు పొందుతారనీ ఆయన అన్నారు. గ్రామాల్లో ఉండే కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ , యాదగిరి , వెంకట్ , దర్శన్ తదితరులు పాల్గొన్నారు

# సీతాయిపేట్‌లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

దర్పల్లి మండలం సీతాయిపేట్ లో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం పరిశీలించారు. రైతుల నుండి ధాన్యం సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించి, కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో సన్నరకం, దొడ్డురకం ధాన్యాన్ని సేకరించారు, ట్రక్ షీట్స్



వచ్చాయా, బిల్ టాగ్ అయ్యిందా, కొత్త గన్నీ బ్యాగులు అందాయా అని ఆరా తీశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను ఓపీఎంఎస్ తో పాటు లోకల్ యాప్ లోనూ నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, రైతుల సౌకర్యార్థం జిల్లా వ్యాప్తంగా 629 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసారి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం సేకరణకై వేర్వేరుగా కేంద్రాలను అందుబాటులో ఉంచామని వివరించారు. కనీస మద్దతు ధరతో పాటు సన్న ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ అందజేయనున్నదని, ఈ మేరకు ఓపీఎంఎస్ తో పాటు ఆన్ లైన్ లో, లోకల్ యాప్ లో వివరాలు నమోదు చేయిస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేశామని అన్నారు. అన్ని కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచామని, లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరుగుతోందని తెలిపారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.




## సమగ్ర కుటుంబ సర్వేను అవగాహన కల్పించిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత, నందిపేట్**

తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి డొంకేశ్వరం మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం తొండకూర్ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించి ప్రజలకు వున్న అపోహలు తొలగించరు. ఈ సర్వే ద్వారా కుటుంబ సభ్యుల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సంబంధిత వివరాలు ప్రభుత్వానికి తెలుస్తాయి కాబట్టి, సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు, వివిధ పథకాలు అందించాలన్న సంకల్పంతో ఉందని నాయకులు పేర్కొన్నారు. ప్రజలు సర్వే అధికారులకు తన కుటుంబ వివరాలు అందించి సర్వేను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వై.ఎస్ గంగాధర్, మైనారిటీ మండల అధ్యక్షులు డాక్టర్ ఫరీద్, మాజీ సర్పంచ్ దశ గౌడ్, జెల్ల రాజన్న, బోదాసు గంగాధర్, జంగం లింగం, మల్కన, బద్దన్న గంగారాం, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8న టీఆర్ఎస్ఎంఏ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నగరంలోని వంశీ ఇంటర్నేషనల్ లో ఈ నెల 8న టీఆర్ఎస్ఎంఏ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుదని జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి స్థానిక ప్రేస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఇట్టి సమావేశంలో ప్రవేట్ పాఠశాలలు యజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి రాష్ట్ర బాధ్యుల సందేశాలు జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర టీఆర్ఎస్ఎంఏ అధ్యక్షులు కందల పాపి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ అతిథులుగా హాజరుకానున్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని పాఠశాల యజమాన్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యాక్రమంలో సత్యనారాయణ రెడ్డి, రాఘవేంద్ర, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ బిబిసి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనస్ మాట దేవుడెరుగు! ధాన్యం కొంటే చాలు మహాప్రభు!!

### మండల రైతుల ఆవేదన!!!





**అక్షర విజేత, శివంపేట.**

సన్నాలకు 500 రూపాయల బోనస్ మాట దేవుడు ఎరుగు కనీసం దాన్యం కొంటే చాలు అని శివంపేట మండల రైతులు అంటున్నారు. శివంపేట మండలంలోని వివిధ గ్రామాలలో ఆర్భాటంగా పోటాపోటీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రెండు వారాలు గడుస్తున్న నేటికీ కొనుగోలు జరగడంలేదని శివంపేట మండల రైతులు మండిపడుతున్నారు. కొనుగోలు కేంద్రంలో ప్రారంభించి కొబ్బరికాయలు కొట్టి 15 రోజులు గడుస్తున్న కొనుగోలు ప్రారంభించకపోవడం దురదృష్టకరమని మండల రైతులు ఆరోపిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చిన ధాన్యాన్ని రైతులు ఆరబెడుతున్న కొనుగోలు చేయక దిక్కుతోచని స్థితిలో రైతులు అకాల వర్షాలకు భయపడి కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేయక దళారులను ఆశ్రయిస్తున్నారు అని మండల రైతులు తెలిపారు. ఇది అదనంగా భావించిన దళారులు క్వింటలకు 2150 రూపాయలు తూకం తరుగు క్వింటలకు 6 నుంచి 9 కిలోలు వరకు తగ్గిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండల రైతులు ఆరోపించారు. ఒకవేళ అధికారులు గానీ ప్రభుత్వంగానే తొందరగా స్పందించకుంటే శివంపేట మండల రైతులము అందరం కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని శివంపేట మండల రైతులు ప్రభుత్వానికి హెచ్చరించారు.

## ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

**అక్షర విజేత సిద్దిపేట**



బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లిలో నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంను పరిశీలించి ఏ ఒక్క ఇల్లు కూడా మిస్ కాకుండా పగడ్భందిగా ఇండ్ల వివరాలను నమోదు చేసి స్టిక్కర్ వెయ్యాలని అలాగే 9 వ తేదీ నుండి కుటుంబ సభ్యుల సామజిక, విద్యా, ఉపాధి, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ మరియు కుల వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలనీ గణన ఎన్యూమరేటర్లను, సూపరవైజర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట సిద్దిపేట ఆర్డీఓ సధానందం, తహసీల్దార్ సలీమ్ మియా తదితరులు ఉన్నారు.నిర్వహించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో సదరం సర్టిఫికెట్ల జారీలో అవినీతికి తావు లేదు

- కొన్ని సంఘాల నేతలు డిపిఎం కంప్యూటర్ ఆపరేటర్ల పై అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరం
- భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**



వికారాబాద్ జిల్లాలో వైకల్య ధ్రువీకరణ పత్రాల జారీలో డిపిఎం నర్సింహులు, కంప్యూటర్ ఆపరేటర్ వెంకటయ్య సంతోష్ అవినీతికి పాల్పడుతున్నట్లు కొందరు నేతలు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్ అన్నారు.కావాలనే కొన్ని సంఘాల నేతలు వారిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వికారాబాద్ జిల్లాలో సదరం సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి అవినితికీ తావు లేకుండా నిబద్దత గా పని చేస్తూన్న అధికారులపై కొన్ని సంఘాల నేతలు అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరమని అన్నారు. వికారాబాద్ జిల్లాలో అర్హులైన వికలాంగులందరికీ సకాలంలో సదరం సర్టిఫికెట్లన పంపిణీ చేస్తూ ఎలాంటి అవినీతికి అవకాశం ఇవ్వకుండా నిజాయితీగా తమ విధులను నిర్వర్తిస్తున్న ఉద్యోగస్తులపై కొన్ని సంఘాల నేతలు కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తూ నిబద్ధతగా పనిచేస్తున్న అధికారులను ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సర్టిఫికెట్లు తాండూర్ బోర్డు వారే పంపిణీ చేస్తున్నారని,వికారాబాద్ బోర్డ్ వికారాబాద్ వాళ్లే పంపిణీ చేస్తారు తక్షణమే సదరం అధికారులపై తప్పుడు ఆరోపణలు చేసిన నేతలు వెంటనే క్షమాపణ చెప్పాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పరిగి మండల్ అధ్యక్షులు చేద్రయ్య, దోమ మండల్ అధ్యక్షులు చక్కయ్య, మురహరి చారి, గణేష్ ,బంది రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక లాంటిది సోషల్ మీడియా విభాగం

**టీపిసిసి రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి చామల రఘుపతి రెడ్డి**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియా విభాగం విన్నముఖ లాంటిదని టీపీసీసీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి శ్యామల రఘుపతి రెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ సోషల్ మీడియా సమీక్ష సమావేశం నిర్వహించడం నిర్వహించామని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చామల రఘుపతి రెడ్డి పాల్గొనీ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియా వెన్నుముక లాంటిదని అన్నారు.అంతేకాకుండా కష్ట పడి పని చేసే వారికి తగిన ప్రాధాన్యం ఉంటుందని అన్నారు.ప్రభుత్వం అబివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసే విధంగా విస్తృతంగ సోషల్ మీడియా లో ప్రచారం చేయాలని అన్నారు.అదేవిధంగా సోషల్ మీడియా లో పనిచేసే వారికి పార్టీలో, ప్రభుత్వంలో భవిష్యత్ లో వారికి స్థాయిని బట్టి సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్,కో కో ఆర్డినేటర్ సిద్ధునూరి యాదగిరి,టౌన్ కో ఆర్డినేటర్ విజయ్ మండల కో ఆర్డినేటర్లు సిద్దయ్య ,నందు,శ్రీకాంత్, నరేందర్ భరత్,వెంకట్,తులసీదాస్,అశ్రఫ్ అలి, మహేందర్, గ్రామ కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణం పోయిన తల తెగిన దళితులకు అండగా ఉంటా!




- టెంటు వేసుకుని ఇంటి వద్ద ఉంటా దరఖాస్తులు ఇవ్వండి.
- 9న దళిత బంధు ఇవ్వకుంటే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను నియోజకవర్గంలో తిరగనివ్వం.
- రైతు పండించిన ప్రతి గింజ కొనాలి, బోనస్ ఇవ్వాలి.
- ప్రభుత్వంపై నమ్మకం లేకనే ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్ముకుంటున్నారు.
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.

**అక్షరవిజేత,కరీంనగర్:**

దళిత బంధు విషయంలో తన ప్రాణం పోయిన తల తెగిన దళితులకు అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు బుధవారం హుజరాబాద్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం పాయిలెట్ ప్రాజెక్టుగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి హుజురాబాద్ లోని సుమారు 20వేల కుటుంబాలను ఆదుకున్నారని అన్నారు. రెండో విడత దళిత బంధు డబ్బులు వారి అకౌంట్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అకౌంట్లను ఫ్రీజ్ చేసి దళితులను దగా చేస్తుందన్నారు మాజీ మంత్రి గంగుల కమలాకర్ తో పాటు తనపై కూడా కాంగ్రెస్ నాయకులు కావాలని బదనాం చేస్తున్నారని అన్నారు ఇప్పటికే అసెంబ్లీ సమావేశాలు పలుమార్లు దళిత బందు పై ప్రభుత్వాన్ని నిలదీశానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి బట్టి విక్రమార్క దళిత బంధు రెండో విడత ఎందుకు ఆపుతున్నారు చెప్పాలని ఆయన ప్రశ్నించారు దళిత బంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తుందని వెంటనే నియోజకవర్గంలోని దళితులందరికీ రెండో విడత దళిత బంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈనెల 9న తాను హుజురాబాద్ లోని ఇంటి వద్ద టెంట్ వేసుకొని ఉంటానని, దళిత బంధు రెండో విడత రాని వారంతా వచ్చి తమ దరఖాస్తులు నేరుగా ఇవ్వాలని సూచించారు దరఖాస్తులను కలెక్టర్ వద్దకు స్వయంగా తానే తీసుకువెళ్లి కలెక్టర్ కు అందజేస్తానన్నారు ఈనెల 20లోపు దళితులందరికీ రెండో విడత దళిత బంధు ఇవ్వకుంటే కాంగ్రెస్ నాయకులను ప్రజాప్రతినిధులను నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పండించిన పంటను గింజ కూడా కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వంపై నమ్మకం లేకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయించి ధాన్యాన్ని అమ్ముకుంటున్నారని అన్నారు ఒక్కో రైతు క్వింటాల్ పై 900 రూపాయల వరకు నష్టపోతున్నారని అన్నారు రెండు లక్షల రుణమాఫీ చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేశారని మిగిలిన 60% రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు సన్న వడ్లను గుర్తించేందుకు కొత్తగా మిషన్లు తీసుకువచ్చి దానిలో ఒక గింజను వేసి నిర్ధారించడం ఎంతవరకు సరైందని ఆయన అన్నారు హుజురాబాద్ నియోజకవర్గంలో 90% దొడ్డు వడ్లనే పండిస్తారని అన్నారు రైతులను రుణమాఫీ బోనస్ రైతు బీమా రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దిగమించిందన్నారు రైతులు ప్రభుత్వానికి అమ్మిన వడ్లకు కూడా డబ్బులు ఇస్తారో లేదో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు అలాగే పత్తి పండించిన రైతులకు కూడా 7000 నుంచి 7500 ఇస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం 5000 కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు ప్రభుత్వం వెంటనే రైతులను అన్ని విధాల ఆదుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ నాయకులు కౌన్సిలర్లు అపరాధ ముత్యం రాజు తాళ్లపల్లి శ్రీనివాస్ కొంద్ర నరేష్, తొగరు సదానందం మారపల్లి సుశీల ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో పీ.హెచ్.సీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**అక్షర విజేత: చిగురుమామిడి**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ ఐఏఎస్ అజయ్ యాదవ్ తో కలిసి ఫార్మసీ రూమ్, ఐపీ వార్డు, ఓపీ వార్డులు, ల్యాబ్, లేబర్ రూమ్ పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.స్టాక్ రిజిస్టర్ లో మందుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. వైద్యాధికారి సందీప్ రెడ్డి, స్టాఫ్ నర్స్ సునీత, ఫార్మసిస్ట్ లీలా తదితరులు ఉన్నారు

# ఉచిత మెడికల్ క్యాంపును పోలీస్ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలి

-అదనపు పోలీస్ కమీషనర్







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సింధూశర్మ ఆదేవానుసారంగా నిజామాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఉచిత మెడికల్ క్యాంపును పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెడికవర్ హస్పటల్ నిజామాబాద్ వారి సౌజన్యంతో ఈ కార్యాక్రమం నిర్వహించగా ముఖ్య అతిధులుగా అదనపు డిసిపి (అడ్మిన్) కోటేశ్వర రావు, అదనపు డిసిపి (లా అండ్ ఆర్డర్) బస్వారెడ్డి, అదనపు డిసిపి (ఎ.ఆర్) శంకర్ నాయక్ హజరుకావడం జరిగింది.

ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) మాట్లాడుతూ సిబ్బంది ఎల్లప్పుడు విధుల నిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని సిబ్బంది యొక్క కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రస్తుత పరిస్థితులలో వ్యాధులు ఏంతో వేగంగా విస్తరిస్తున్నాయని, అట్టి వ్యాధుల భారీన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని, మనం తీసుకునే అన్నిరకాల ఆహర పదార్ధలలో కల్తీ చాలా గలదని, కొన్ని వ్యాదులకు గతంలో వైద్యం అందుబాటులో ఉండేది కాదని ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాదునిక వైద్య సదుపాయాలు అందుబాటులో గలవని, ప్రత్యేకంగా ఇసిజి, 2డిఈకో, బిపి, కంటి పరీక్ష, రాండమ్ బ్లడ్ షుగర్, సిబిపి (కంప్లీట్ బ్లడ్ పిక్చుర్) దంత పరీక్షలు మొదలగు వైద్య పరీక్షల ద్వారా ఈ వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి ఇతర వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, మనకు అందుబాటులో గల ఆరోగ్య భద్రతను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతీ సంవత్సరం ఒక్కసారైన మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించవలెనని, మందులు వాడేదానికంటే ముందు జాగ్రతలు తీసుకోవడం మంచిదని అన్నారు. ఇలాంటి క్యాంపులు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనియమని ఈ క్యాంపు నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహిస్తారని దీనిని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో గల సిబ్బంది, పోలీస్ కార్యలయం సిబ్బంది, పోలీస్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది, హోమ్ గార్డ్సు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దాదాపు 370 మంది సిబ్బంది పరీక్షలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యాక్రమంలో నిజామాబాద్, బోధన్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపిలు, రాజా వెంకట్ రెడ్డి, పి.శ్రీనివాసులు, ఎస్. శ్రీనివాస్ రావ్, రిజర్వు ఇన్స్పెక్టర్స్ తిరుపతి (ఎమ్.టి.ఓ), శ్రీనివాస్ (వెల్ఫేర్) పోలీస్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డా? సరళ, దేవాగౌడ్ పోలీస్ స్టాఫ్, డాక్టర్లు శ్రీ సందీప్ రావ్ (కార్డియాలజిస్ట్), ప్రశాంత్ (పర్మనాలజిస్టు, దత్తు రాజు (జనరల్ మెడిసిన్), కౌశిక్ (జనరల్ సర్జన్), రామకోటేశ్వర రావ్ (ఆర్థోపెడిక్) సుష్మ నాగసూరి (గైన కలజిస్టు), అజయ్ కుమార్ (కిడ్నీ) సాంబశివరావ్ (డెంటల్) వెంకట్ (పిడియాట్రిక్), వెంకటేశ్ (కంటి వైద్యులు) సిబ్బంది, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా పాల్గొన్నారు.



## మోటార్ సైకిళ్లు దొంగలించిన నిందితున్ని అరెస్టు చేసిన ఇన్స్పెక్టర్లు సైదా, ముత్యం రాజు



**అక్షర విజేత గజ్వేల్:**

5 మోటార్ సైకిళ్లు దొంగలించిన నిందితున్ని గజ్వేల్ ఇన్స్పెక్టర్లు సైదా, ముత్యం రాజు అరెస్టు చేశారు.కేసు వివరాలు ఇరువురు ఇన్స్పెక్టర్లు తెలియపరుస్తూ బుధవారం రోజు ఉదయం నమ్మదగిన సమాచారంతో గజ్వేల్ లో బైకుల ను దొంగలించిన వ్యక్తి తూప్రాన్ లో ఉన్నాడని నమ్మదగిన సమాచారంతోవెంటనే అక్కడికి వెళ్లి నిందితుడు దండు ఠాగూర్ తండ్రి మల్లయ్య వయసు :22 సంవత్సరాలు, నివాసం: రావెల్లి గ్రామం తూప్రాన్ మండలం మెదక్ జిల్లా అతనిని చాకచక్యంగా పట్టుకొని గజ్వేల్ పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి విచారించగా పై నిందితుడు దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక బైకును, గౌరారం పిఎస్ పరిధిలో ఒక బైకును, గజ్వేల్ పిఎస్ పరిధిలో మూడు బైకులను దొంగతనము చేసినాడని అంగీకరించినందున నిందితుని వద్దనుండి ఐదు మోటర్ సైకిల్ స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్కు పంపించిన అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజుమోటార్ సైకిల్ దొంగను చాకచక్యంగా పట్టుకున్నందుకు ఇన్స్పెక్టర్లు సైదా, ముత్యంరాజు, ఎస్ఐ శంకర్, క్రైమ్ పార్టీ సిబ్బంది యాదగిరి ఏఎస్ఐ, కానిస్టేబుళ్లు నవీన్, రవి ,నరేందర్, వెంకటేష్ ,స్వామి లను గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి అభినందించినారు.

## సైబర్ జాగృత దివస్ కార్యక్రమం ద్వారా సీనియర్ సిటిజన్స్‌ను చైతన్యం చేయాలి

-అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్)





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ హైదరాబాద్ వారి ఆదేశానుసారంగా నేడు నిజామాబాద్ ఇంచార్జీపోలీస్ కమీషనర్ సింధూశర్మ సూచనల మేరకు నేడు నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సైబర్ జాగృత దివాస్ లో భాగంగా సీనియర్ సిటిజన్స్ ను చైతన్యం చేయడం కోసం అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) పి.కోటేశ్వర రావు పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ ఎసిపి వై.వి రావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక వినియోగం ఎక్కువ కావడం వల్ల సైబర్ నేరాల సంఖ్య అదే స్థాయిలో పెరిగి పోయిందని, సైబర్ నేరాలకు చెక్ పెట్టడం, సీనియర్ సిటిజన్ కు సమర్ధవంతంగా సేవలందించడం లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని సాంకేతిక పద్దతులకు తగ్గట్టుగా దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగుతున్నా నేపధ్యంలో సైబర్ క్రైమ్ యూనిట్ల యొక్క అవశ్యకత చాలా ఉన్నదని, ఇందు కోసమే పోలీస్ శాఖ ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించి 1930 ద్వారా కూడా సైబర్ క్రైమ్ రిపోర్ట్ చేయవచ్చని, ప్రధానంగా భాదితులు డబ్బులు పోయిన వెంటనే ఫిర్యాదు చేయడానికి ముందుకు రావాలని, మోసపూరిత లావాదేవీలు జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే వాటిని తక్షణం నిలిపి వేసి సంబంధిత ఖాతాను ఫ్రీజ్ చేసే విధంగా చూడవచ్చని, సైబర్ నేరాల కేసుల్లో పూర్తి స్థాయి ఆధారాలను సేకరించి నేరస్థులను గుర్తించడం జరుగుతుందని, వారికి శిక్ష పడేలా చేయడం ద్వారా భాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్ కు డిజిటల్ అరెస్టు స్కామ్స్, ఇన్వేస్టుమెంటు (స్టాక్) ఫ్రాడ్స్, ఇంపర్సొనేషన్ (వేషదారణ) ఫ్రాడ్స్ మొదలగు వాటి పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రజలకు అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో సైబర్ క్రైమ్ పోలీసులు పవర్పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆహ్వానితులకు అవగాహన కల్పించారు. ఈ కార్యాక్రమంలో సైబర్ క్రైమ్ ఎసిపి వై.వెంకటేశ్వర రావు, నిజామాబాద్ ఎసిపి రాజా వెంకట్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, నిజామాబాద్ సీనియర్ సిటిజన్ ఫారం అధ్యక్షులు, సీనియర్ సిటిజన్స్, పోలీస్ కార్యాలయం సిబ్బంది, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

నగరంలోని 13వ డివిజన్ లో మంగళవారం షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పందించి వెంటనే 10వేల రూపాయల ఆర్థిక సహాయం, ఒక నెల రేషన్ ను 13వ డివిజన్ కార్పొరేటర్ మహ్మమద్ హరూన్ ఖాన్ ద్వారా అందజేసారు. షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిపోయిన కుటుంబ సభ్యులు రాష్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, 13వ డివిజన్ కార్పొరేటర్ మహ్మమద్ హరూన్ ఖాన్ కు ధన్యవాదాలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పాపన్నపేట సొసైటీ చైర్మన్ గుణిశెట్టి మల్లేశం



**అక్షరవిజేత,పాపన్నపేట**

మండల కేంద్రమైన పాపన్నపేట లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పాపన్నపేట పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ గుణిశెట్టి మల్లేశం ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రైతులు ఎట్టి పరిస్థితుల్లోను దళారులకు తమ ధాన్యాన్ని అమ్మ వద్దని సూచించారు. సన్నాలకు ప్రభుత్వం మద్దతు ప్రత్యేక ధర ఇస్తారన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సతీష్ కుమార్, వ్యవసాయ శాఖ ఏఈఓ రజిత, మాజీ సర్పంచులు టి గురుమూర్తి గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆకుల శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ పోతేదర్ రుక్మిణి మల్లన్న, డిసిసి అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ అప్ప, మాజీ ఉపసర్పంచ్ ఎండి కలీం, సుంకరి శివయ్య, మూశెట్టి కిష్టయ్య, సుంకరి పెద్ద కిష్టయ్య, భూమా గౌడ్, ఆకుల సుధాకర్, పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# 2024 సం.నకు ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డులకు నామినేషన్ల ఆహ్వానం

## -కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి



ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, ఓటు హక్కు వినియోగించుకోవడంపై 2024 సంవత్సరంలో ఓటర్లకు అవగాహన పెంపొందించి చైతన్య పరచడానికి కృషి చేసిన ఉత్తమ ప్రచారానికి సంబంధించి, భారత ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. మీడియా హౌస్ ల నుండి 2024 సం.నకు ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్స్ ను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డులు నాలుగు విభాగాల్లో ఉన్నాయని, ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్‌లైన్ సోషల్ మీడియాకు ఒక్కొక్కటి చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఓటరు హక్కులపై అవగాహన పెంపొందించడం, ఎలక్షన్ టెక్నాలజీ అంశాలను ప్రచారం చేయడం వంటి అంశాల్లో ప్రాముఖ్యతను చూపిన మీడియా సంస్థలను గుర్తించడం ఈ అవార్డుల ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ అవార్డులను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, 2025 జనవరి 25వ తేదీన అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రచార నాణ్యత, ఖచ్చితత్వం, ప్రజా పరిజ్ఞానం, ఓటర్లకు సరైన సమాచారాన్ని అందించడం, ప్రత్యేక కథనాలు, చర్చలు వంటి అంశాల ఆధారంగా ఈ అవార్డులను నిర్ణయిస్తారని, ప్రతి విభాగంలో పాల్గొనే సంస్థలు తమ ప్రచారం యొక్క సారాంశం, ప్రచురణ లేదా ప్రసారం యొక్క వార్త ఇతర సంబంధిత ప్రచార కార్యకలాపాలతో సహా నిజ ప్రతులను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 10వ తేదీ (10.12.2024) లోగా తమ సిఫార్సును రాజేష్ కుమార్ సింగ్, అండర్ సెక్రటరీ (కమ్యూనికేషన్), ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, నిర్వచన్ సదన్, అశోక రోడ్, న్యూ ఢిల్లీ...110001 చిరునామాకు పంపాలని సూచించారు. ఈ-మెయిల్ ద్వారా %ఎవసఋు-ూఅజఅంఅశీఅఏవఝఅ.స్ట్రశీజ.అఅ% కు పంపవచ్చని, హిందీ లేదా ఇంగ్లీష్ కాకుండా ఇతర భాషలలో ఉన్నట్లైతే ఆంగ్ల అనువాదాన్ని కూడా జతపరచాలని కలెక్టర్ తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) ప్రకటించిన 2024 ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు గాను క్రింది చూపిన నిబంధనలు, షరతులు వర్తిస్తాయని అన్నారు. ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్‌లైన్, సోషల్ మీడియా విభాగాల్లో అవార్డులు అందిస్తారని, ప్రతి విభాగంలో ఉన్నత ప్రమాణాలు, ప్రసార సమయం, సామర్థ్యం, ప్రజలపై చూపిన ప్రభావం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు. ప్రింట్ మీడియా ప్రచురించిన వ్యాసాల సంఖ్య, ఆర్టికల్స్ ప్రచురించిన ప్రింట్ ఏరియా స్క్వేర్ సెంటీమీటర్లు, మరియు పాఠకులలో అవగాహన కల్పించేందుకు చేసిన కార్యక్రమాల సమాచారాన్ని పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ, వెబ్ అడ్రస్ లింక్, ఫుల్ సైజ్ ఫోటో కాపీ, న్యూస్ పేపర్ ప్రింట్ కాపీ, ఆర్టికల్స్ సమర్పించాలని తెలిపారు. టెలివిజన్, రేడియో ఎంట్రిలకు ప్రసారమైన కార్యక్రమం యొక్క వ్యవధి, ఫ్రీక్వెన్సీ, మొత్తం ప్రసార సమయం వివరాలను సీడీ, డీవీడీ లేదా పెన్ డ్రైవ్ ద్వారా సమర్పించాలని తెలిపారు. ఆన్‌లైన్, సోషల్ మీడియా పోస్ట్‌లు, బ్లాగ్‌లు, ట్వీట్‌లు, లేదా ఇతర సోషల్ మీడియా ప్రచారాల సమీక్షను, మరియు వాటి ప్రభావం వివరాలతో పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ, వెబ్ అడ్రస్ లింక్, ఆన్ లైన్ యాక్టివిటీ వివరాలు సమర్పించాలని సూచించారు. 2024 సంవత్సరం లోనే ప్రసారం, ప్రచురణ లేదా ఆన్‌లైన్‌లో పోస్టు చేయబడాలని, ఇతర భాషలలో సమర్పించినట్లైతే ఆంగ్ల అనువాదం తప్పనిసరని తెలిపారు. ప్రతి ఎంట్రీకి సంస్థ పేరు, చిరునామా, టెలిఫోన్, ఫ్యాక్స్ నంబర్లు, ఈ-మెయిల్, తదితర పూర్తి వివరాలతో 10 డిసెంబర్, 2024 లోగా పంపాలని పేర్కొన్నారు. ప్రతి ఎంట్రీని ప్రచారం నాణ్యత, సరికొత్త ప్రచార పద్ధతులు, ప్రజలపై సాధించిన ప్రభావం వంటి అంశాల ఆధారంగా ఆమోదిస్తారని కలెక్టర్ తెలిపారు.

# సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలలి



- సెర్వే విషయంలో అనుమానాలు ఉంటే అధికారులను సంప్రదించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు.

అక్షర విజేత:చిగురుమామిడి

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పర్యటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలసి రేకొండ గ్రామంలోని 13వ వార్డు లో మండల కేంద్రంలోని పదోవార్డులో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని,ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని,అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు .ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ,ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని సూచించారు.సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు,లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని , ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు.సర్వే విషయంలో అనుమానాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

సర్వేకు అవసరమైన వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని యజమానులకువివరించి చెప్పాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో చిగురుమామిడి ఎంపీడీవో మధుసూదన్,ఆర్ఐ సంతోష్, కార్యదర్శులు అజయ్ కుమార్, రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# గూడూరు గురుపీఠంలో ప్రధాన అర్చకులు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు !!



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో గ్రామానికి చెందిన స్వర్గీయ పెద్దగోని జిన్నారం పెద్దగోని అంజమ్మ - లింగయ్య గౌడ్ పుణ్య దంపతుల కుమారుడు బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది శ్రీగురుపీఠం ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ ప్రముఖ సంఘ సేవకులు జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్- రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీగురుపిఠంలోని బాలాలయంలో నేడు దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది . ప్రత్యేక పూజలలో భాగంగా శ్రీగురుపీఠం ప్రధాన అర్చకులు వంశీకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం రోజు స్వామివారికి మహా పూజలు నిర్వహించడం జరిగినది. ఈసందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ నేడు దత్తాత్రేయ స్వామి సాయిబాబా. సుబ్రహ్మణ్యం స్వామి. వెంకటేశ్వర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ఆవు పాలు నెయ్యి తోవిగ్రహాలకు అభిషేకం హారతి నిర్వహించడం జరిగిందని. ప్రతిరోజు పూజా కార్యక్రమంలో ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ప్రధాన అర్చకులు వంశీకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో జిన్నారం సూర్య కుమార్ గౌడ్. కె.సత్యనారాయణ గౌడ్. వెంకటస్వామి. బ్రహ్మచారి. భానూరి గోనయ్య గౌడ్.మల్లయ్య భక్తులు పాల్గొన్నారు

# మద్యపానం సేవించి వాహనాలు నడపరాదు: కృష్ణ ఎస్సై ఎండి నవీద్

**జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు**



అక్షర విజేత కృష్ణ

వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యపానం సేవించి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ ఎండి నవీద్ తెలిపారు కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయంత్రం ప్రధాన రహదారిపై ఎస్సై ఎండి నవీద్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది అని ఈ సందర్భంగా ఎస్ఐ ఎండి నవీద్ మాట్లాడుతూ వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు. అలాగే కార్ అద్దలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఎవరైనా కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు అని ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రేస్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ఎస్ఐ కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీ కమీషనర్ గా ఇ.సుధీర్ కుమార్

## శుభాకాంక్షలు తెలిపిన మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ...



అక్షర విజేత వర్ధన్నపేట

వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన కమీషనర్ గా ఇ. సుధీర్ కుమార్ బుధవారం భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ, వార్డు కౌన్సిలర్లు కమీషనర్ సుధీర్ కుమార్ కు పూల బొకే అందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సమ్మెట సుధీర్,మంచాల రామకృష్ణ,తుమ్మల రవీందర్,తోటకూరి రాజమణి,బిజెపి పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి సత్యం, మాజీ కోఆప్షన్ నెంబర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వర్ధన్నపేట మండల అధ్యక్షుడు అన్వర్, నాయకులు బిక్షపతి,శ్రీనివాస్, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.ల




# తెలుగుదేశం పార్టీ వర్ధన్నపేట మండల ఆడక్ కమిటీ మెంబర్‌గా మునుకుంట్ల దేవేందర్ నియామకం

అక్షర విజేత వర్ధన్నపేట



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మునుకుంట్ల దేవేందర్ ను తెలుగుదేశం పార్టీ వర్ధన్నపేట మండల ఆడక్ కమిటీ మెంబర్ గా నియమితులయ్యారు. వర్ధన్నపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చాడ మరియ ( సురేఖ) వర్ధన్నపేట టిడిపి పార్టీ మండల అడక్ కమిటీ మెంబర్ గా మునుకుంట్ల దేవేందర్ ను నియమించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా మునుకుంట్ల దేవేందర్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ బడుగు బలహీనుల పేదల పార్టీ సామాన్యులను సైతం రాజకీయాలు నేర్పి లీడర్లుగా తీర్చిదిద్దిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ, రెండు రూపాయల కిలో బియ్యం, పేదవారికి బట్టలు, ఇల్లు లేని వారికి ఇల్లు, మహిళలకు సమాన హక్కులు , రైతులకు, భూమి శిస్తునుండి విముక్తి కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ .స్వర్గీయులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రంలో ఏ గ్రామంలో చూసిన వాటర్ ట్యాంకులు, స్కూల్ బిల్డింగులు, సిసి రోడ్లు, చెక్ డ్యాములు, పచ్చదనం పరిశుభ్రత, ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణలో ఎదిగిన నాయకులు ఈరోజు ముఖ్యమంత్రులు గా ,మంత్రులు గా, ఎమ్మెల్యేలు గా , జడ్పిటిసిలు గా, ఎంపీపీలు గా, పి ఎ సి ఎస్ చైచైర్మన్ గా , మండల పార్టీ అధ్యక్షులు గా, సర్పంచులు గా , ఎంపీటీసీలు గా, రాజకీయ పదవులు అనుభవించారు, అనుభవిస్తున్నారు అని ఈ సందర్భంగా అన్నారు. ఈ నియమకానికి సహకరించిన వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ చాడ మరియా సురేఖ కి కృతజ్ఞతలు తెలియజేశారు....

# భాదిత కుటుంబానికి బియ్యం పంపిణి

అక్షర విజేత వర్ధన్నపేట

వర్ధన్నపేట :భాదిత కుటుంబానికి ఆత్మీయ నేస్తం(కాకతీయ స్కూల్)పక్షాన బియ్యం పంపిణి చేసి అండగా నిలిచారు.వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన పాశికంటి సహదేవ్ ఇటీవల మృతి చెందాడు.బుధవారం ఆత్మీయ నేస్తం(కాకతీయ స్కూల్) పక్షాన 50 కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాకతీయ యాజమాన్యం గొడిశాల శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయులు ఆబర్ల సాయిలు,సమ్మెట సదాశివుడు, కోదాటి అరవింద్,మహేందర్, పెద్దూరి మహేష్, తుళ్ళ కుమారస్వామి, అంబటి ఎల్లస్వామి, పోశాల సంతోష్ కుమార్ మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

